క్లుప్తంగా

పిఠాపురం రోడ్డులో చెత్త తొలగింపు



పిఠాపురం రోడ్డు మార్జిన్‌లో చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

సాక్షి ఇంపాక్ట్

సామర్లకోట: పిఠాపురం రోడ్డులో చెత్తను తొలగించి రహదారిని శుభ్రం చేశారు. ఈనెల 21న సాక్షి దినపత్రికలో 'అభివృద్ధి పథంలో అధ్వానం' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. పిఠాపురం రోడ్డులో ఉన్న చెత్తను తొలగించి, చెత్త వేస్తున్న వారికి నోటీసులు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ సీఎంఏ నయీం అహ్మద్ ఆదేశాలు జారీ చేశారు. దాంతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శానిటరీ వర్కర్లు రోడ్డు మార్జిన్ వెంబడి ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ రహదారి శుభ్రతపై సత్వరమే స్పందించడంపై స్థానికులు హర్షాం వ్యక్తం చేస్తున్నారు.

రైల్వే ఆస్తులను కాపాడాలి



రైల్వే గేటు వద్ద ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సామర్లకోట: రైల్వే ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని రైల్వే సీఐ డి.రామారావు అన్నారు. స్థానిక ఎల్‌సీ గేటు 426 వద్ద ప్రయాణికులకు సీఐ ఆధ్వర్యంలో ఆర్పీఎఫ్ ఎస్సై ఎస్.రామకృష్ణ, జీఆర్పీ ఎస్సై బి.లోవరాజు అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో వందే భారత్ రైళ్లపై అవగాహన లేని పిల్లలు రాళ్లు విసురుతున్నారని తెలిపారు. వందే భారత్ రైలులో ఉన్న సీసీ కెమెరాల ద్వారా అకతాయిలను గుర్తించే అవకాశం ఉంటుందని చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రైల్వే ఆస్తులను కాపాడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. నాన్–బెయిలబుల్ కేసులలో చిక్కుకుని విద్యార్థులు భవిష్యత్తు పాడుచేసుకోవద్దన్నారు.

మరిడమ్మకు స్వర్ణ పుష్పాలతో పూజలు



బంగారు, వెండి పుష్పాలతో పూజలు చేస్తున్న ఆలయ పండితులు

పెద్దాపురం: మరిడమ్మ అమ్మవారికి శుక్రవారం బంగారు, వెండి పుష్పాలతో పూజలు చేశారు. ఆలయ ట్రస్టీ చింతపల్లి బ్రహ్మాజీ, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్‌వీ రామ్మోహనరావుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, చండీహోమంతో పాటు బంగారు, వెండి పుష్పాలతో పూజలు చేయగా, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొత్తపల్లి: విద్యుత్ లైన్లు బాగుజేస్తున్న నేపథ్యంలో మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఈఈ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. మండలంలోని నాగులపల్లి, రమణక్కపేట, నాగులపల్లి ఉప్పరగూడెం గ్రామాలతో పాటు నాగులపల్లి చెరువులకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకూ విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

షుగర్ మిల్లు కార్మికులకు చెక్కుల పంపిణీ



కార్మికులకు చెక్ అందజేస్తున్న సిద్ధార్థ ఇన్‌ఫ్రా చైర్మన్ చలమలశెట్టి సునీల్

పిఠాపురం: కిర్లంపూడి షుగర్స్ కంపెనీలో ఉపాధి కల్పోయిన కార్మికులకు సిద్ధార్థ ఇన్‌ఫ్రా చైర్మన్, వైఎస్సార్ సీపీ నేత చలమలశెట్టి సునీల్ శుక్రవారం చెక్కుల పంపిణీ చేశారు. ఆన్‌లైన్‌లో ఎక్కువకు కోడ్ చేసి ఆ భూములను దక్కించుకున్న ఆయన కార్మికులకు నష్ట పరిహారంగా రూ.10 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించి రూ.5 కోట్లు పంపిణీ చేసినట్టు కార్మిక నాయకులు తెలిపారు. కొన్నేళ్లుగా తాము ఉద్యమాల ఫలితంగా తమకు న్యాయం జరిగిందని కృతజ్ఞతలు తెలుపుతూ కార్మికులు చలమలశెట్టి సునీల్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రుణాలు ఇచ్చి.. కల నెరవేర్చి..

- సాకారమవుతున్న పేదల సొంతింటి కల
- జగనన్న కాలనీల్లో వేగంగా ఇళ్ల నిర్మాణాలు
- పొదుపు మహిళలకు అదనపు రుణం
- ఇప్పటి వరకు పూర్తయిన ఇళ్లు 3030



పొన్నాడలో నిర్మిస్తున్న ఇంటిని పరిశీలిస్తున్న ఏఈ శ్రీనివాసరావు



గొల్లప్రోలు లే అవుట్‌లో నిర్మిస్తున్న ఇళ్లు

కొత్తపల్లి: పేదల సొంతింటి కల నెరవేరింది. ప్రభుత్వం ఇళ్ల స్థలాలు అందించి, ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షల నిధులు మంజూరు చేసింది. ఇప్పుడు ఆర్థిక స్థోమత లేని స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు ప్రభుత్వం అదనంగా రుణాలు అందిస్తుండడంతో ఆయా కాలనీల్లో గృహ నిర్మాణాల వేగం పెరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో మొదటి విడతగా 7,647 ఇళ్లు మంజూరు కాగా ఇప్పటి వరకూ 3,030 గృహాలు పూర్తి చేశారు. మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయి. వీటి నిర్మాణాల్లో వేగం పెంచేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. ఇళ్ల నిర్మాణ సామగ్రి సిమెంట్ 100 బస్తాలు, ఇసుక 20 టున్నులు, స్టీలు 485 కేజీలు లబ్ధిదారుల చెంతకే చేర్చుతోంది. ఆయా కాలనీల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. ఇళ్ల నిర్మాణం ప్రారంభించని వారు స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు అదనంగా ఒక్కొక్కరికీ రూ.35వేల రుణాలను అందిస్తుంది. ఇంటి నిర్మాణం చేపట్టిన మహిళలకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

మొదటి విడతలో మంజూరైన ఇళ్లు

మండలం	మంజూరైనవి	పూర్తయినవి
కొత్తపల్లి	2402	777
గొల్లప్రోలు రూరల్	1283	565
అర్బన్	2061	481
పిఠాపురం రూరల్	1419	759
అర్బన్	482	448



నిర్మించుకున్న సొంతింటి వద్ద ఉమా మహేశ్వరి

వేగంగా ఇళ్ల నిర్మాణం



వైఎస్సార్ జగనన్న కాలనీల్లో సొంతంగా ఇళ్లను నిర్మించుకునేందుకు మహిళలు ఉత్సాహాన్ని చూపుతున్నారు. గృహాలు నిర్మించుకుంటున్న స్వయం సహాయక సంఘాల సభ్యులు ఒక్కొక్కరికీ రూ.35వేలు అందిస్తున్నాం. గృహాలు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నాం. మండలంలో సుమారుగా 700 ఇళ్లు పూర్తి కాగా 44 శ్లాబులు, 85 గోడ దశలో ఉన్నాయి. మిగిలినవి కూడా వివిధ దశలో ఉన్నాయి. కొమరగిరి పంచాయతీలో కాకినాడ అర్బన్‌కు సంబంధించి సుమారు 16వేల మందికి పైగా ఇళ్ల పట్టాలు ఇచ్చారు. ఆ లే అవుట్‌లో కూడా ఇళ్లనిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.

– శ్రీనివాసరావు, గృహ నిర్మాణశాఖ ఏఈ కొత్తపల్లి మండలం

సొంతింటి కల నెరవేరింది



సొంత ఇల్లు నిర్మించుకోవాలనే నా కల నెరవేరింది. జగనన్న ఇచ్చిన మాట ప్రకారం ఇళ్ల స్థలం ఇవ్వడమే కాకుండా ఇంటి నిర్మాణానికి రుణాలను మంజూరు చేసింది. ఆయన మేలు మరువలేం. ఆయన సీఎం కావడం వల్లే నిరుపేదల మహిళల కల నెరవేరింది.

– పట్టా తులసి, పొన్నాడ

ప్రభుత్వ పాఠశాలల్లో చురుగ్గా చేరికలు



విద్యార్థులకు అడ్మిషన్లు అందజేస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

సామర్లకోట: ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న వివిధ పథకాలు, సౌకర్యాలకు ఆకర్షితులై విద్యార్థులను చేర్పడానికి తల్లిదండ్రులు పోటీ పడుతున్నారు. దీనిలో భాగంగా బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎం తోటకూర సాయిరామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ ద్వారా అడ్మిషన్లు జోరుగా సాగుతున్నాయి. ఈ మేరకు సాయిరామకృష్ణ మాట్లాడుతూ పేరెంట్ కమిటీ చైర్మన్, సిబ్బంది సహకారంతో ఈ ఏడాది పట్టణ ప్రభుత్వ స్కూళ్ల పరిధిలో తమ విద్యార్థులు 573 మార్కులతో పదో తరగతి ఫలితాల్లో అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. ఈ ఏడాది నుంచి 9వ తరగతి నుంచి సీబీఎస్‌ఈ సిలబస్ అమలుకు అనుమతులు పొందినట్లు సాయిరామకృష్ణ తెలిపారు. క్రీడారంగంలో కూడా తమ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో గుర్తింపు పొందినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ చందలాడ శ్రీనివాసరావు, సైన్సు టీచర్లు ఏఎల్‌వీ కుమారి, ఎ.శ్రీవల్లి, బ్రహ్మానందంతో వివిధ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి విద్యార్థులను చేర్చుకుంటున్నట్లు హెచ్‌ఎం తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విద్యార్థులకు అడ్మిషన్లు అందజేశారు.

అర్హులకే సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే పెండెం దొరబాబు
- గొల్లప్రోలులో గడప గడపకూ మన ప్రభుత్వం



గొల్లప్రోలులో స్థానికులకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే పెండెం దొరబాబు

పిఠాపురం: నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్యే పెండెం దొరబాబు గ్రామస్తులకు వివరించారు. అర్హత ఉంటే చాలు ఏ పైరవీలు, రాజకీయ సిఫార్సులు, అవినీతి లేకుండా నేరుగా ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. గొల్లప్రోలు నగర పంచాయతీ 7వ వార్డు సచివాలయం 19వ వార్డు ఈబీసీ కాలనీలో శుక్రవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించారు. ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆశించారు. ఆయన మాట్లాడుతూ అర్హత ఉంటే ప్రతి కుటుంబంలోను ఏదో ఒక పథకం వర్తించిందని ఎవరికి ఏదీ రాలేదనే మాట లేకుండా అన్ని వర్గాలకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ప్రతి పక్షాలు గ్రామాల్లో అడుగు పెట్టే అర్హత లేక ప్రభుత్వ పథకాలపై తప్పుడు ప్రచారాలకు దిగుతున్నారన్నారు. ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకం అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

విశ్వసనీయతకు మారుపేరు జగన్

- ఎమ్మెల్యే పెండెం దొరబాబు
- అమినాబాద్‌లో సీసీ రోడ్లకు శంకుస్థాపన



సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే దొరబాబు

కొత్తపల్లి: ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం హామీలన్నీ అమలు చేసి విశ్వసనీయతకు మారుపేరుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిలిచారని ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. మండలంలోని అమినాబాద్‌లో ఓఎన్‌జీసీ నిధులు రూ.9లక్షలతో చేపట్టబోయే సీసీ రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన ఎమ్మెల్యేను సర్పంచ్ నక్క మణికంఠబాబు శాలువా, పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో నరకాసుర పాలన సాగేదని అన్నారు. ప్రస్తుతం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి గ్రామంలో గడప గడపకూ వెళ్లి సమస్యను తెలుసుకుని వాటిని పరిష్కరించేలా ప్రతి సచివాలయ పరిధిలో అభివృద్ధి కోసం రూ.20 లక్షల నిధులను కేటాయిస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే వర్మ గ్రామాల్లో తిరుగుతూ మతిస్థిమితం లేని మాటలు మాట్లాడుతున్నారన్నారు. ప్రజలకు, రైతులకు కష్టం వస్తే ముందు ఉండేది సీఎం జగనే అని గుర్తించుకోవాలన్నారు. జరగబోయే ఎన్నికల్లో 175 స్థానాల్లో విజయమే తమదే అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుబ్బల తులసీకుమార్, కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, సర్పంచులు పులి జయబాబు, రొంగళ వీరబాబు, రావి రమేష్, ఎంపీటీసీ, ఎంపీడీఓ అబ్రహం లింకన్, మండల ఇంజినీరింగ్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక

కొత్తపల్లి: ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఆకర్షితులై అమీనాబాదులో టీడీపీకి చెందిన పలువురు నాయకులు వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన ఎమ్మెల్యే పెండెం దొరబాబు వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. గ్రామ సర్పంచి నక్కా మణికంఠ ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. పార్టీ చేరిన వారిలో 12వ వార్డు సభ్యుడు పిక్కి రాంబాబు, సూరాడ మసేన్, కొవ్విరి కోదండ, మేరుగు జగన్నాథం, ఓసుపల్లి రాంబాబు, మైలపల్లి మసేను తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గుబ్బల తులసీకుమార్, కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

రిలయన్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- జెడ్పీటీసీ సూరిబాబు



మందులను పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సూరిబాబు

పెద్దాపురం: రిలయన్స్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యులు గవరసాని సూరిబాబు అన్నారు. మండలంలోని కాండ్రకోటలో పశుసంవర్ధక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఆ సంస్థ మేనేజర్ బద్రే నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రైతు సదస్సులో అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా పాడి రైతులకు వైఎస్సార్ పశు బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రైతులు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ కోరారు. రైతులకు మరిన్ని సేవలు అందించనున్నట్టు నాగేశ్వరరావు తెలిపారు. అనంతరం సుమారు 98 పశువులకు ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాండ్రకోట, కిర్లంపూడి పశువైద్యాధికారులు నవీన్, వినోద్‌తో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పథకాల పంపిణీలో వలంటీర్లే కీలకం

- ఎమ్మెల్యే పెండెం దొరబాబు
- వలంటీర్లకు సత్కారం



వలంటీర్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే పెండెం దొరబాబు

పిఠాపురం: సంక్షేమ పథకాలు ప్రజలకు పంపిణీ చేయడంలో వలంటీర్ల పాత్ర కీలకమని ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. గొల్లప్రోలులో శుక్రవారం వలంటీర్ల వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయంటే వలంటీర్ల కృషే కారణమన్నారు. గతంలో ప్రజలు ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాల చుట్టు కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన వలంటీర్ వ్యవస్థ ఆ సమస్యలన్నిటిని తీసిపారేసిందన్నారు. ప్రతి ఇంటికి ఒక తమ్ముడిగా అన్నగా కొడుకుగా చెల్లిగా అక్కగా వలంటీర్ ఉండి వారి అవసరాలను తెలుసుకుని ప్రభుత్వానికి తెలియజేసి వాటి పరిష్కారంలో కీలక పాత్ర వహిస్తున్నారన్నారు. ప్రజాసేవకు అంకితమైన వలంటీర్లను సత్కరించుకోవడం మన బాధ్యతగా చూడాలన్నారు. ఈ సందర్భంగా గొల్లప్రోలు మండలంలో సేవ వజ్ర అవార్డు పొందిన గొల్లప్రోలు మండలం చెందుర్తికి చెందిన కోనేటి మాధురి, సేవారత్న అవార్డులు పొందిన చిట్టూరపు దాసు, జగ్గారపు సౌజన్య, మంగం దుర్గ, మద్దాల శ్రీహరి, పేపకాయల గణితలకు ఆయన అవార్డులు అందజేసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిగెల రామయ్యమ్మ, వైఎస్సార్ సీపీ నేతలు పర్ల రాజా, జ్యోతుల భీముడు, గండ్రేటి శ్రీరామచంద్రమూర్తి, నేమాని ఆదివిష్ణు, గంధం నాగేశ్వరరావు, మొగలి అయ్యారావు, దాసం పూసలు, మొగలి సాంబశివరావు, తెడ్లపు చిన్నారావు, అరిగెల రామయ్యదొర, కడింశెట్టి బాస్కరరెడ్డి పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

హక్కులు, చట్టాలపై అవగాహన అవసరం



వేసవి శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న అచ్చారావు

పెద్దాపురం: విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మానవ హక్కుల సంఘం నాయకులు భళ్లమూడి సూర్యనారాయణమూర్తి అన్నారు. శుక్రవారం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు అధ్యక్షతన జరిగిన వేసవి శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే బాలల హక్కులపై మరింత అవగాహన ఏర్పర్చుకోవాలన్నారు. డ్రాయింగ్ టీచర్ పావని మాట్లాడుతూ విద్యార్థులు మేధస్సును వెలికితీసేందుకు వేసవి శిక్షణ తరగతులు దోహదపడతాయన్నారు. విద్యార్థులను ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సాహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. అనంతరం చేనేత రంగంలోని పలు అంశాలపై విద్యార్థులకు వివరించారు.

కోరమండల్ సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే కురసాల కన్నబాబు
- సీఎస్సార్ నిధులతో నిర్మించిన అదనపు గదులు, ఆర్వో ప్లాంట్ ప్రారంభం



ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కురసాల కన్నబాబు

కాకినాడ రూరల్: వాకలపూడి, వలసపాకల గ్రామాల్లో కోరమాండల్ ఎరువుల కర్మాగారం సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయని, మరిన్ని సేవలు అందించాలని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు కోరారు. మండలంలోని వాకలపూడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో సుమారు రూ.25 లక్షలతో నిర్మించిన రెండు అదనపు తరగతి గదులను, వాకలపూడి జ్యోతిరావు పూలే కాలనీలో రూ.10.38లక్షలతో నిర్మించిన ఆర్వో ప్లాంట్‌ను శుక్రవారం ఎమ్మెల్యే కన్నబాబు ప్రారంభించారు. ఈ మధ్య కాలంలో కోరమాండల్ సంస్థ సీఎస్సార్ నిధులతో ఎక్కువగా సేవలందిస్తుందోని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో బీసీ, ఎస్సీలు, మత్స్యకారులు ఎక్కువగా ఉన్నందున ఎక్కువ నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అమీర్ అల్వీ, కాకినాడ యూనిట్ హెడ్ శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ కె.సత్యనారాయణ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువుల ఉత్పత్తితో పాటు కర్మాగారం ప్రాంతంలోని 5 కిలో మీటర్ల పరిధిలోని గ్రామాల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను అత్యధికంగా కేటాయిస్తుందన్నారు. వాకలపూడి హైస్కూల్ హెచ్‌ఎం అభ్యర్థన మేరకు రెండు అదనపు గదులు నిర్మించామన్నారు. బీసీ కాలనీలో 800 కుటుంబాలకు చెందిన సుమారు 2వేల మందికి సరిపడేలా అత్యాధునిక సాంకేతికతతో ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేశామన్నారు. డీఎల్‌డీఓ నారాయణమూర్తి, పంచాయతీ కార్యదర్శి పాండు రంగారావు, సీనియర్ నాయకుడు గోపుశెట్టి పద్మజ బాబ్జీ, రంగకుమార్, దినేష్, పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పంపిణీ చేయనున్న విద్యాకానుక కిట్లను వాకలపూడి హైస్కూల్‌లో పరిశీలించారు.

మరింత నాణ్యతతో ఉపాధి పనులు చేయాలి

- 2022-23లో రూ.10.26 కోట్లతో పనులు
- ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు

సామర్లకోట: ఉపాధి హామీ పనులు 2023–24లో మరింత నాణ్యతతో చేయాలని ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించి సామాజిక తనిఖీ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఉపాధి హామీ స్టేట్ రిసోర్స్ పర్సన్ చిరంజీవి 18 గ్రామాల పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లకు జిల్లా రిసోర్సు పర్సన్లను పరిచయం చేశారు. జిల్లా రిసోర్సు పర్సన్లు ఒకొక్కరు మూడు రోజుల చొప్పున ఆరు గ్రామాల్లో పర్యటించి వివరాలు సేకరించారని తెలిపారు. 18 గ్రామాల్లో 2022–23 ఆర్థిక సంవత్సరంలో రూ.10.26 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఉపాధి కూలీలకు రూ.7.38 కోట్లు చెల్లించగా మిగిలిన రూ.1.88 కోట్లు మెటీరియల్ కాంపోనెంట్‌గా చెల్లించినట్టు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ డి.శ్రీలలిత, ఎంపీటీసీ సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఏపీఓ ప్రభాకర రావు, సిబ్బంది పాల్గొన్నారు.

అమరావతిలో అన్ని వర్గాలకు ఆవాసం



సమావేశంలో మాట్లాడుతున్న నాగమణి

కాకినాడరూరల్: పేదలకు అమరావతిలో ఇళ్ల స్థలాలు రాకుండా ప్రతిపక్షాలు అడ్డుకున్నా సుప్రీంకోర్టు తీర్పుతో 50 వేల మందికి పట్టాలు పంపిణీ చేసిన నేత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఏపీ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి అన్నారు. శుక్రవారం ఆమె నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. అమరావతిలో అన్ని సామాజిక వర్గాల పేదలు నివాసం ఉండేలా 50 వేల మంది పేదలు గూడును కలిగి ఉండేలా సీఎం జగన్ చేశారన్నారు. టీడీపీ నెలకొల్పిన ప్పుడు కూడు, గూడు, నీడ అనే నినాదంతో ప్రజల్లోకి వచ్చి విజయం సాధించారన్నారు. చంద్రబాబు ఆ నినాదాన్ని తుంగలో తొక్కారన్నారు.

సామాజిక భవనాలకు మోక్షం

నియోజకవర్గంలో ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉన్న సామాజిక భవనాలకు మోక్షం కల్పిస్తున్నట్టు ఎమ్మెల్యే కురసాల పేర్కొన్నారు. మండలంలోని వాకలపూడి బీసీ (జ్యోతిరావు పూలే)కాలనీలో శుక్రవారం ఆయన పర్యటించి రహదారులు, డ్రైనేజీలకు ప్రతిపాదనలు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు ఫిల్లర్ల దశలో నిలిచిపోయిన సామాజిక భవనాన్ని పరిశీలించి సానుకూలంగా స్పందించి త్వరలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. డీఎల్‌డీఓ నారాయణమూర్తి, పంచాయతీ కార్యదర్శి పాండురంగారావు, వాకలపూడి నాయకులు పాల్గొన్నారు.